నులిపురుగులను నులిమేద్దాం

విశాలాంధ్ర-కాశినాయన : ఆల్ బెండజోల్ మాత్రలు చప్పరించి మింగడం వలన నులిపురుగులను నులిమేయ వచ్చునని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భవ్య పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు రవీంద్ర బాబు ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమం పైరెడ్డికొట్టాల ప్రాథమి కోన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్.ఓ. భవ్య మాట్లాడుతూ పిల్లలు, కిశోర బాలల కడుపులో నులిపురుగులు ఉన్నట్ల యితే వారు నీరసంగా ఉంటారన్నారు. శారీరక, మానసిక లోపాలను కలిగి ఉంటారన్నారు. నులి పురుగుల వలన పిల్లలలో ఎదుగుదల ఉండదన్నారు. రక్తహీనత ఏర్పడి అనారోగ్యాల బారిన పడతారన్నారు. ఆల్ బెండజోల్ మాత్రలవలన నులిపురుగులను నిర్మూలించవచ్చునన్నారు. ఒకటి నుండి ఎనిమిదవ తరగతివరకు విద్యార్థులచే మాత్రలు చప్పరింపచే సి మింగించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దాదాపీర్ , తిరుపేలయ్య, ఎ.ఎన్.ఎమ్. మెహరున్నీసా, ఆశ కార్యకర్త సుహాసిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల మాత్రలతో రక్తహీనతకు అడ్డుకట్ట

విశాలాంధ్ర-తొండూరు: నులి పురుగల మాత్రల ద్వారా రక్తహీనతకు అడ్డుకట్ట వేయవచ్చని ఆరోగ్య విస్తరణాధికారి సుబ్రమణ్యం పేర్కొన్నారు. మంగళవారం జాతీయ నులి పురుగుల నిర్మూ లన కార్యక్రమంలో భాగంగా తొండూరు మండలం, సంతకొవ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని గోటూరు గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాల , అంగన్వాడీ కేంద్రము నందు మెడికల్ ఆఫీసర్ డాక్టర్. ముంతాజ్ , మండల అభివృద్ధి అధికారి విష్ణుల్ల ఆదేశాల నుసారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.రామచంద్రారెడ్డి ఆధ్వర్యం లో స్కూల్ పిల్లలకు అల్బెన్డజోల్ మాత్రలు తినిపించడం జరిగినది. సుబ్రమణ్యం మాట్లాడుతూ పిల్లలలో నులిపురుగుల కారణంగా రక్తహీనత ను అరికట్టవచ్చునని తెలిపారు. తదుపరి హెచ్.సి.హెచ్.ఓ శ్రీలక్ష్మిగారు పిల్లలకు సబ్బుతో చేతులు శుభ్రపరచుకునే పద్దతులను గురించి చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు కె.నాగా ర్జునరెడ్డి ,ఆరోగ్యకార్యకర్త టి.మేరీ, ఆశా కార్యకర్త శాంతికుమారి , బి.ప్రశాంతి పాల్గొన్నారు.

వేంపల్లెలో: స్థానిక వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

ఎన్ఎస్ఎస్ యూనిట్ ,తాళ్లపల్లె ప్రైమరీ హెల్త్ సెం టర్ వారి ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు నులిపురుగుల మాత్రలను పంపిణీ చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ చెరసాల యోగాంజ నేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రల ఉపయోగా లు వాటిని ఎలా వినియోగిం చు కోవాలో సూచనలు ప్రైమరీ హెల్త్ సెంటర్ వారు విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. 280 మంది విద్యార్థులకు ఆల్బెండజల్ మాత్ర లు పంపిణీ చేసినట్లు ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి డాక్టర్ ఓబుల్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగేంద్ర ,వృక్ష శాస్త్ర విభాగ్యపతి శ్రీకాంత్ రెడ్డి , కళ్యాణి, విద్యార్థులు పాల్గొన్నారు .

అన్ని ఎమ్మెల్సీ స్థానాలు వైసీపీవే : ఎమ్మెల్యే రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్రంలో అన్ని ఎమ్మెల్సీ స్థానాలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మంగళవారం మున్సిపల్ చైర్మెన్ ఛాంబర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ, పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిశాయన్నారు. ఉపాధ్యాయులు విజ్ఞతతో ఆలోచించారని సమస్యలు పరిష్కరిస్తాం అని ప్రభుత్వం చెప్పడంతో బలమైన మార్పు వచ్చింద న్నారు. ప్రైవేటు టీచర్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వెంట నడవడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయ, పట్టభద్ర ఎన్నికలలో ఏకపక్షంగా వైఎస్ఆర్‌సీపీ వైపు నడవటం ఎంతో అభినందనీయం అన్నారు. ప్రొద్దుటూరులో ఉపాధ్యాయ ఓట్లు1220 ఉండగా 1123 ఓట్లు పోల్ అయ్యాయని అలాగే 15వేల ఓట్లు పట్టభద్రులు ఉండగా 10,138ఓట్లు పోల్ అయ్యాయని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల విషయంలో తెలుగుదేశం పార్టీ చేస్తున్న విమర్శలు సరికాదన్నారు. చంద్రబాబు మొదలు తెలుగుదేశం నాయకులు ఈ ఎన్నికలలో అధికార పార్టీ డబ్బుతో ఓట్లు కొనుగోలు చేసిందని విర్మశలు చేయడం చూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుగా ఉందన్నారు. 2014లో జరిగిన, అలాగే 2019లో జరిగిన ఎన్నికలలో తేదేపా డబ్బులు పంపిణి చేయలేదా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఆడలేక మద్దెల దరువు అన్న చందాన తేదేపా అధినేత చంద్రబాబు వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రజలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్ల ఏకపక్షంగా ఉన్నారని, తేదేపా చేస్తున్న విమర్శలు ఎవ్వరు నమ్మరని ఆయన అన్నారు. ఈ సమావేశంలో పోరెడ్డి నరసింహారెడ్డి, కాకర్ల నాగశేశారెడ్డి, వరికూటి ఓబుల్‌రెడ్డి, వంశీధర్ రెడ్డి, ద్వార్శల భాస్కర్‌రెడ్డి, గౌస్, కమాల్‌బాష, జీలాన్ తదితరులు పాల్గొన్నారు.

వైకుంత వాహనం, గుడిసె దగ్ధం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: మండల కేంద్రంలోని వెంకయ్య స్వామి గుడి సమీపంలోని స్మశానంలో ఉన్న వైకుంత వాహనానికి సోమ వారం రాత్రి గుర్తు తెలియని దుండగులు నిప్పంటించి దగ్ధం చేశారు. మంగళ వారం ఉదయం ఎర్రచం దనం పార్క్ సమీపంలోని దినసరి కూలీ కి చెందిన గుడిసె విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ధ్వంసం అయ్యిందని ఫైర్ ఆఫీసర్ కె విజయ్ కుమార్ పేర్కొన్నారు. అగ్ని ప్రమాదం జరిగిన సమాచారం అందుకున్న ఫైర్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ప్రదీప్ కుమార్, వెంకటసుబ్బయ్య, నవీన్ కుమార్, చక్రవర్తి తదితరులు ఫైర్ ఇంజన్ తో హుటా హుటీన రెండు ప్రాంతాలకు వెళ్ళి మంటలు పక్కకు వ్యాపించకుండా మంటలను ఆర్పి వేసి వేశారు. చుట్టు ప్రక్కల వారు మంటలను ఆర్పడానికి ప్రయత్నం చేసిన వారికి సాధ్యం కాలేదు. అగ్ని మాపక సిబ్బందికే సాధ్యమైంది. అగ్ని ప్రమాద సంఘటన స్థలాలను మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచి తోట శివసాయి, వైసిపి నాయకులు కంపరాజు నాగేంద్ర రాజు, ట్రాన్స్కో ఎఇ యోగా నంద్ తదితరులు వెళ్లి పరిశీలించి అగ్ని ప్రమాద సంఘటనపై ఆరా తీశారు.

ఇంటర్ పరీక్షలపై నిఘా

- 144 సెక్షన్ అమలు
- యర్రగుంట్ల కేంద్రంలో 394 మంది విద్యార్థులు

విశాలాంధ్ర- యర్రగుంట్ల : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రంలో నేటి నుంచి ప్రారం భం కానున్న ఇంటర్మీడియేట్ వార్షిక పరీక్షలకు మొదటి సంవత్సరం 170 మంది ద్వితీయ సంవత్సరం 224 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు చీఫ్ సూపరింటెండెంట్ కె.త్రివిక్రమ్‌రెడ్డి తెలిపారు. కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య పరీక్షలు జరగనున్నాయని ఎలాంటి మాస్ కాపీయింగ్‌కు అవకాశం లేకుండా చర్యలు తీసుకున్నట్లు ఆయన వివరించారు. పరీక్షలను సీసీ కెమెరాల నిఘాలో నిర్వహిస్తున్నట్లు వివరించారు. పరీక్షా కేంద్రానికి అర్ధ కిలోమీటరు పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని అలాగే జిరాక్స్ సెంటర్ల మూసివేతకు ఆదేశాలు ఇచ్చామన్నారు. పరీక్షలకు డిపార్టుమెంటల్ అధి కారిగా బి.దీప నియమితులైనట్లు ఆయన తెలిపారు. ఈ నెల 29వరకు పరీక్షలు కొనసాగుతాయన్నారు. ఇదిలా ఉండగా మంగళవారం పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన త్రివిక్రమ్ రెడ్డి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. బల్లలపై హాల్‌టిక్కెట్లలోని నెంబర్ల నమోదు, మంచినీటి సౌకర్యం వంటి అంశాలపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. స్వయంగా ఈ వ్యవహారాలను పరిశీలించారు.

మార్క్స్ అడుగుజాడలే ప్రపంచ ప్రజలకు దిక్సూచి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కారల్ మార్క్స్ రచించిన సిద్ధాంతమే ప్రపంచ ప్రజలకు దిక్సూచి కానుందని రాయలసీమ కమ్యూని స్టు పార్టీ ఆర్‌సి పి రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి అన్నారు. కారల్ మార్క్స్ వర్ధంతి పురస్కరించుకొని ఆర్‌సిపి రాష్ట్ర కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోపిడీ పెట్టుబడేదారులు గుట్టు చప్పుడు కాకుండా చేస్తున్న దురాగతాన్ని బట్టబయలు చేసి శ్రామిక కార్మిక సామాన్య ప్రజలను చైతన్యవంతులను చేసిన మహా గ్రంథమే మార్క్ సిద్ధాంతమని ఆయన వివరించారు. ప్రపంచానికి పట్టిన ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడడానికి పెట్టుబడును దారులు సైతం అన్వేషిస్తున్న మార్గం కారల్స్ మార్గమేనని నమ్మి వివిధ దేశాలు ఆయనను అనుసరిస్తున్నాయని, ఆయన మనతో లేకపోయినా ఆయన రచించిన గ్రంథం మనలను అభివృద్ధి వైపు ముందుకు నడిపిస్తుందని ఆయన తెలిపారు. ముఖ్యంగా కమ్యూనిస్టులు ఆయనను చదవాలని, ప్రతి ఒక్కరి ఇళ్లల్లో ఆయన రాసిన మహా గ్రంథం ఉండాలని ప్రతి రోజు దానిని చదివి దానికి అనుకూలంగా నడుచుకున్నప్పుడే ప్రపంచ ప్రజలను మరింత చైతన్యవంతులను చేయుటకు ఉపయోగపడతాయని ఆ దిశగా రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ కారల్ మార్క్స్ విధానాన్ని తెలిపే స్టడీ సెంటర్లను పున ప్రారంభిస్తూ కార్యకర్తలందరికీ సిద్ధాంత విధానాన్ని తెలుపుట కొరకు కామ్రేడ్స్ వారి వారి ప్రాంతాలలో కలవనున్నామని రానున్న రోజులలో వీరిని శక్తివంతులుగా తయారు చేసి ప్రజా ఉద్యమాలను రూపొందిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నగర కార్యదర్శి మక్బూల్ బాషా, నగర కార్యదర్శి వర్గ సభ్యులు లక్ష్మీదేవి, ప్రసాద్, చాపల సుబ్బరాయుడు, దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటేష్, రైతు సంఘం నాయకులు ప్రతాపరెడ్డి, ముని రెడ్డిలు పాల్గొన్నారు.

మద్యపాన నిషేదం అమలు చేయాలి

విశాలాంధ్ర- పులివెందుల: రాష్ట్ర వ్యాప్తంగా మద్యపాన నిషేదం అమలు చేయాల ని కోరుతూ మంగళ వారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీఐ మద్దిలేటికి ఎమ్మార్పీఎస్ విన్నవించింది. ఆ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్యమాదిగ, జిల్లా నాయకుడు కృష్ణమూర్తిలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని కులాల పేదలకు వంద యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించాలన్నారు. అలాగే వ్యవసాయ కూలీలకు గుర్తింపు కార్డులు అందజేసి ఆరోగ్య భద్రత, ప్రమాద భీమా, గర్భిణీ స్త్రీలు, బాలింతలకు 6 మాసాలు నెలకు రూ.3000/- చొప్పున పోషణ పథకం ప్రవేశపెట్టాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. మద్యపానాన్ని నిషేదిస్తేనే మహిళలు తలెత్తుకుని జీవిస్తారన్నారు. వ్యవసాయ కూలీల మీద జీవనం సాగించే సామాన్య మధ్య తరగతి కుటుంబాలలోని భర్తలు మద్యపాన వ్యసనాల వల్ల కొన్ని కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయి. ప్రజా సంకల్ప యాత్రలో అధికారంలోకి వస్తే దశల వారీగా మద్యపానం పూర్తిగా నిషేధిస్తామని ప్రతిపక్షనేతగా వైయస్ జగన్మోహన్ రెడ్డి మహిళలకు ఇచ్చిన మాటను మరచిపోయిన విషయాన్ని వారు గుర్తుచేశారు. మద్యపాన నిషేదం అమలు చేస్తే లక్షలాది కుటుంబాలు ఊపిరి పీల్చుకొని ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలపై ఆశపడకుండా ప్రభుత్వానికి భారం తగ్గించి వారి కాళ్లపై నిలబడి వారి కుటుంబాలను పోషించుకునే వారవుతారన్నారు. .జంబూ ద్వీపం పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ అగ్రకులాల పేదలకు 400 యూనిట్లు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ విషయమై ముఖ్యమంత్రి జగన్ స్పందిస్తారని వారు ఆశాభావం వ్యక్తంచేశారు.

బందోబస్తు ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : బుధవారం, బేస్తవారం ఒంటిమిట్ట మండల కేంద్రంలో నడివీధి గంగజాతర ఉంటుందని అందుకు బందోబస్తు, మైకు పర్మిషన్ ఇవ్వాలని నడివీధి గంగమ్మ గ్రామ కమిటీ మెంబర్లు మన్నేరు చెంచప్ప, గుర్రంకొండు శీను ఒంటిమిట్ట ఎస్ఐ మధుసూదన్‌రావుకు అర్జీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుధవారం రాత్రి చెక్కభజన ఉంటుందని ఆసాదోళ్ల కథ ఉంటుందని బేస్తవారం వేకువజామున నడివీధి గంగమ్మ గుడిలోకి వస్తుందని ఆమెకు ఎదురుగా బలులు, పులులు ఉంటాయని అందుకు తగ్గట్లుగా బందోబస్తు ఇవ్వాలని ఎస్ఐ కు విజ్ఞప్తి చేశారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు గంగజాతర జరుపుకొని జయ ప్రదం చేయాలని గంగమ్మతల్లి ఆశీస్సులు తీసుకోవాలని పాడిపంటలు బాగా పండాలని రైతులు చల్లగా ఉండాలంటూ వారు గంగమ్మ తల్లిని వేడుకున్నారు.

వైసీపీ ఎమ్మెల్సీ ఉపాధ్యాయ అభ్యర్థిని అనర్హునిగా ప్రకటించాలి: సీపీఐ

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: పశ్చిమ రాయల సీమ ఉపాధ్యాయ స్థానానికి ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైసీపీ తరపున పోటీ చేసిన ఎంవీ రామ చంద్రారెడ్డికి పోలయ్యే ఓట్లను లెక్కిం చవద్దని సీపీఐ ఏరియా కార్యదర్శి పి.సుబ్బరాయుడు పేర్కొన్నారు. మంగళ వారం సీపీఐ కార్యలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సుబ్బరాయుడు మాట్లాడుతూ ఎంవీ రామచంద్రారెడ్డి నిబంధనలకు వ్యతిరేకంగా టీచర్ ఓటు కలిగిన దేవీప్రసాద్‌రెడ్డిని ఏజెంట్‌గా కౌటింగ్ కేంద్రంలో కూర్చోబెట్టారని, దీనిని పీడీఎఫ్ కత్తి నరసింహారెడ్డి రెడ్డికి ఏజెంట్‌గా కూర్చున్న తాను పోలింగ్ ప్రక్రియ మొదలవక ముందునుంచి అభ్యంతరం తెలిపిన పోలింగ్ పోలింగ్ ఆఫీసర్‌పై అధికారులకు ఫోన్ ద్వారా సంప్రదించినప్పటికి అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆయన తెలిపారు. అందుకే ఓటింగ్ ప్రక్రియ కశెట్టి స్కూల్ నందు సాయంత్రం ఆరున్నర వరకు ఆలస్యం అయిందన్నారు. వైసీపీ రామచంద్రారెడ్డికి ఏజెంట్‌గా కూర్చున్న మాజీ సర్పంచ్ దేవిప్రసాద్‌రెడ్డి అతని ఓటును వేసుకోవాలని చూస్తే సుమారు 20నిమిషాలు పాటు ఆపామని, కానీ తహసీల్దార్ నజీర్‌ఆహ్మద్‌పై అధికారులతో మాట్లాడాను ఓటేసుకోవచ్చు అని ఓటరైన ఏజెంట్‌కు అనుమతి ఇచ్చాడని, నావైపు ఉన్న అభ్యంతరాలు, అధికారుల తీరు అక్కడ ఏర్పాటుచేసిన వీడియోలో నిక్షిప్తమయ్యాయని తెలిపారు. దీనిపై స్థాయి వరకు సీపీఐ వెళ్లి పోరాడుతుందన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.రామయ్య మాట్లాడుతూ ప్రొద్దుటూరులో నిన్న పోలింగ్ కేంద్రాల వద్ద జరిగిన తీరు చూస్తుంటే జుగుప్సాకరంగా ఉందన్నారు. ఒకవైపు పోలీసులున్న డబ్బులు సంచులతో వోటింక్‌కు వెళ్లి వారికి పిలిచి మరి డబ్బులు ఇవ్వడం ప్రజాస్వామ్యమా అని వైసీపీని ప్రశ్నించారు. పోలీసుల చర్యలను సీపీఐగా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో సీపీఐ సహాయ కార్యదర్శి షరీఫ్, సమితి సభ్యులు శివారెడ్డి, ప్రతాప్‌లు పాల్గొన్నారు.

వన్య ప్రాణులకు తాగునీటి సౌకర్యం

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు- పోరుమామిళ్ల (ఎద్దడుగు ఖనం) నందు గల అడవిలో వన్యప్రాణులు తీవ్రమైన ఎండలకు తాగునీరు దొరక్క చనిపోతున్నాయి. వన్యప్రాణులకు వేసవి ముప్పు ముంచేస్తుంది మండు టెండల్లో నీటి కొరత వల్ల వన్యప్రాణులు దాహానికి అల్లాడిపోతున్నాయి. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరిగిపోతుండడంతో నేస్తం సేవా సంస్థ సభ్యులు ఏర్పాటు చేసిన తొట్లకు సాయంత్రం వెళ్లి దాదాపు 35 బిందెలు నీటిని తొట్లకు నింపడం జరిగింది. వేసవికాలం ముగిసే వరకు వణ్య ప్రాణులకు నీరు ఆహారం అందిస్తామని నేస్తం సేవా సంస్థ సభ్యులు చెప్పడం జరుగుతుంది.దాతలు ఎవరైనా కార్యక్రమానికి సహాయం అందించవచ్చు మరియు కార్యక్రమంలో పాల్గొనవచ్చను. ఈ కార్యక్రమానికి దువ్వూరు మండలం గొల్లపల్లె గ్రామానికి చెందిన పాలూరు అశోక్ కుమారు రెండు తొట్లు సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ,పిప్పళ్ళ బాలనాగిరెడ్డి, ఆర్ బి. వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీదే విజయం

విశాలాంధ్ర-అట్లూరు : రాష్ట్రంలో జరిగిన అన్ని ఎమ్మెల్సీ స్థానాలకు వైసీపీ తరపున పోటీ చేసిన అభ్యర్థులు విజయం సాధిస్తారని మండల వైసీపీ నాయకులు పోతిరెడ్డి రెడ్డయ్య మండల అధ్యక్షురాలు పొత్తపి రమాదేవి పేర్కొన్నారు. మంగళవారం అట్లూరు క్రాస్ రోడ్డులో విశాలాంధ్ర విలేకరితో మాట్లాడుతూ సోమవారం మండలంలో జరిగిన ఎన్నికల గురించి ప్రజాప్రతినిధులను వివరాలు అడిగి తెలుసుకున్నానని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి పట్టభద్రులు, ఉపాధ్యాయులు వైసీపీకి అత్యధిక ఓట్లు వేశారన్నారు. బద్వేల్ నియోజకవర్గంలో అట్లూరు మండలంలో కడప ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే డా.సుధ ఆధ్వర్యంలో అట్లూరు మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి పథంలో పయనించేందుకు కృషి చేస్తున్నట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో మన్యంవారిపల్లె వైస్ ప్రెసిడెంట్ మల్లికార్జున రెడ్డి, గంగిరెడ్డి, ఉపత్తి సుబ్బారెడ్డి, పొత్తపి నరసింహ, నరసారెడ్డి, పెంచలయ్యలు పాల్గొన్నారు.

గంగజాతర సందర్భంగా బండలాగుడు పోటీలు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : బుధవారం, బేస్తవారం నడివీధి గంగమ్మ జాతర సందర్భంగా మండల కేంద్రమైన ఒంటిమిట్టలో బేస్తవారం నాడు బండలాగుడు పోటీలు ఉంటాయని ఒంటిమిట్ట నడివీధి గంగజాతర కమిటీ సభ్యులు ఉగ్గురారపు వెంకటరమణ, మామిళ్ల కృష్ణయ్య తెలిపారు. బేస్తవారం మధ్యాహ్నం 1 గంట నుంచి బండలాగుడు పోటీలు ఉంటాయని వచ్చిన ఎద్దుల కమిటీ మెంబర్లు పేర్లు నమోదు చేసుకోవాలని వారు తెలిపారు. మొదటి బహుమతి రూ.40వేలు నడివీధి గంగమ్మ, రెండవ బహుమతి రూ.35వేలు మామిళ్లబాబు, మూడవ బహుమతి రూ.30వేలు పసుపులేటి మల్లికార్జున, పసుపులేటి కృష్ణ, నాలుగో బహుమతి మోదగల పెంచలయ్య రూ.20వేలు, ఐదవ బహుమతి రూ.10వేలు ఉగ్గురారపు వెంకటరమణ, ఆరో బహుమతి రూ.5వేలు మాడా శీను బండలాగుడు పోటీలు చూసేందుకు వచ్చే రైతు సోదరులందరికీ మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమంకు ముఖ్యదాత మోదగల నాగరాజు ఆధ్వర్యంలో ఈ అన్నప్రసాదం ఏర్పాటు చేస్తున్నామన్నారు. అనంతరం చెక్కభజన కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమం తిలకించి గంగమ్మ భక్తులు కోర్కెలు తీర్చుకున్నవారవుతారని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని రైతు సోదరులందరు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ గ్రామ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

అధికారం, డబ్బుతో గెలవడానికి జగన్ ప్రయత్నం: టీడీపీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్స్ ఉపాధ్యాయ ఎన్నికల్లో అధికార పార్టీ అధికార బలం, డబ్బు బలంతో గెలవడానికి ప్రయత్నించిందని తెలుగుదేశం పార్టీ పోలీస్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్సీ బీటెక్ రవిలు అన్నారు. మంగళవారం గాయత్రి టవర్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల్లో వైసిపి కార్యకర్తలు వాలంటీర్లు డబ్బులు ఇచ్చి చీటీలు ఇచ్చి ఓటర్లను ప్రలోభ పెట్టి దొంగ ఓట్లు వేయించారని ఆయన అన్నారు వీటిపై అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదన్నారు. అయినప్పటికీ మేధావులైన గ్రాడ్యుయేట్ ఓటర్లు టిడిపికి ఓట్లు వేసి ఉంటారని మేము భావిస్తున్నా మన్నారు. ఉమ్మడి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిని ఓడించేందుకు వైసిపి నాయకులు 5000 నుండి 10,000వేల వరకు డబ్బులు అధ్యక్షగా పంచారని ఎదవ చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఓటర్లను కొనుగోలు చేస్తున్నారు తప్ప ప్రజలకు అభివృద్ధి చేసి ప్రజల ఆదరణ పొందలేదని తెలిపారు అనంతరం బీటెక్ మాట్లాడుతూ ఎన్నికలు జరిగే ప్రక్రియలో టిడిపి నాయకు లు ఏజెంట్లు వారిని ఎదుర్కొని ప్రతిఘ టించిన వారందరికీ రుణపడి ఉంటానని తెలిపారు. పులివెం దులలో గతంలో ఉమేష్ చంద్ర ఎస్పీగా ఉన్నప్పుడు జరిగిన ఎన్నికలు మళ్లీ ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో జరిగాయని తెలిపారు. టిడిపి జిల్లా కార్యదర్శిగా ఉన్న మా నాయకుడి పై ఏజెంట్గా కూర్చుని ఉంటే అతని టార్గెట్ చేసి లోపలికి చేశారని నాకు తెలిసిందన్నారు. తెలిసిన వెంటనే ఎక్కడో దూరంగా ఉన్న నేను మా కార్యకర్తలను కాపాడుకునేందుకు ఒక్కడినే నా కారులో బయలుదేరి వెళ్లానని తెలిపారు. అయినప్పటికీ అందరూ నీకు ఏదైనా జరుగుతుందన్నప్పటికీ నేను భయపడ లేదని తెలిపారు. నేను అక్కడికి చేరుకోగానే అక్కడే ఉన్న అవినాష్ రాఘవరెడ్డి దాడికి ప్రయత్నించే లోపు అక్కడున్న పోలీసులు నన్ను పోలీస్ కార్‌లో పంపించారని అక్కడే ఉన్న నా కారుపై రాళ్లతో అద్దాలు పగలగొట్టారని తెలిపారు. ఏదేమైనా నా కార్యకర్తలకు నేను అండగా లేకపోతే వచ్చే ఎన్నికల్లో ఎదుర్కోవడం కష్టమని తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

షికారి పాలెం గిరిజనులకు వెలుగు నింపిన కలెక్టర్ గిరీష

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: షికారి పాలెం గిరిజన బిడ్డలకు వెలుగు నింపిన కలెక్టర్ గిరీష గారికి జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సార్యా గారికి, విద్యుత్తు చంద్రశేఖర్ రెడ్డి గారికి ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో సన్మానం చేసి అభినందనలు తెలిపారు సహాయం చేసిన అధికారులకు, మరియు రాష్ట్ర ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు విశ్వనాథ నాయక్, లంబాడ సంఘం జాతీయ నాయకులు మూడే శంకర్ నాయక్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలం షికారి పాలెం తండా గిరిజన బిడ్డలు దశాబ్దాల కాలంగా విద్యుత్తు సౌకర్యం లేక చీకటిలో మగ్గుతున్నారనే విషయాన్ని.. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో కలెక్టర్‌కి వినతి పత్రం ఇచ్చి గిరిజన బిడ్డలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరగా వెంటనే స్పందించిన కలెక్టర్ గిరిశా సంబంధించిన అధికారులకు ఆదేశించి వెంటనే విద్యుత్ సౌకర్యం కల్పించి గిరిజన బిడ్డలకు వెలుగు నింపారని తెలిపారు... అందులో భాగంగానే అటవీ హక్కుల చట్ట ప్రకారం గిరిజనులు సాగు చేసుకుంటున్న భూమిని గిరిజన బిడ్డలకు ఇచ్చి సంబం ధించిన పట్టాలు మంజూరు చేసి గిరిజనులకు ఆదుకోవాలని తెలిపారు. స్పందించిన కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ సంబంధించిన అధికారులతో సమన్వయం చేసి తప్పకుండా సహాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లంబాడ సంఘం జాతీయ నాయకులు మూడే శంకర్ నాయక్, వినోజి దేవరాజు నాయక్, ఎల్లప్ప రానా జయపతి రామన్నలు నాయక్ దేవరాణి బాయప్ప పాల్గొన్నారు.

వృక్షో రక్షతి రక్షితః

విశాలాంధ్ర-చిట్వేలి : భగభగ మండే ఎండలు కంప చెట్టు నీడ దొరికినా చాలురా స్వామి అంటూ కాసేపు నిలబడి సేద తీర్చుకుందామనిపిస్తుంది. ఈ సందర్భంగా సంస్థ సామాజిక కార్యకర్తలు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల క్రితం చిట్వేల్ హెల్ప్ లైన్ సొసైటీ పోలీసుశాఖ దాతల సహకారంతో గ్రీన్ చిట్వేల్ అనే నినాదంతో మన రాబోవు తరాలకు అందమైన ప్రకృతిని కానుకగా ఇవ్వాలనే ఆకాంక్షతో చిట్వేలి ప్రధాన రహదారి వెంబడి లక్షల రూపాయలు ఖర్చుపెట్టి సంరక్షిస్తూ వస్తున్న చెట్లను బ్రిటిష్ నాటి కాలంలో నాటిన మహా వృక్షాల సైతం నరికి వేయడం కొన్ని చోట్ల అయితే మొక్కల సంరక్షణ వలయాల సైతం సమాచారం ఇవ్వకుండా తీసుకెళ్లి పోవడం చాలా బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఎస్ సామాజిక కార్యకర్తలు గాల శివారెడ్డి, ఇంతియాజ్ అహ్మద్, కందుల నరసింహనాయుడు, అంబరపు రాము, మాదినేని నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

కాలువలో పసికందు మృతదేహం

ఆడశిశువుగా గుర్తింపు- పులివెందులలో ఘటన

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణం క్రిస్టియన్ లైన్ సమీపంలోని ఓ మురుగుకాల్వలో మంగళ వారం పసికందు మృత దేహం లభ్యమైంది. మురికి కాల్వలో చెత్తాచెదారం అడ్డుపడటంతో మృతదేహం కూడా అక్కడే ఇరుక్కుపోయింది. ఈ విషయాన్ని ఆ ప్రాంత ప్రజలు మునిసిపాలిటీ సిబ్బందికి తెలియజేశారు. ఇంతుకు స్పందించి మున్సిపల్ కార్మికులు అక్కడి వెళ్లి శిశువును ఆడ శిశువుగా గుర్తించారు. శిశువు మృతదేహం లభించిన ప్రాంతం క్రిస్టియన్‌కాలనీ కావడంలో ఆ ప్రాంతానికి చెందిన వారా లేక ఇతర ప్రాంతాల వారిదా అన్న కోణంలో దర్యాప్తు చేపట్టాల్సి ఉంది. మరి ఆడశివు అని వదలేశారా లేక వివాహేతర సంబం ధంతో గర్భశిశివును పడేశారా..అన్న విషయం అంతుచిక్కని ప్రశ్నంగా మారింది. కాగా ఇటీవల మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకుని వారం రోజులు గడవక ముందే ఇలాంటి అమానవీయ ఘటన చోటు చేసుకోవడం చర్చనీయాంశమైంది. కాగా ఈ విషయాన్ని స్నేహితఅమృతహస్తం అధ్యక్షుడు రాజుకు సమాచారం అందివ్వడంతో ఆయన అధికారుల సహకారంతో శిశువు మృతదేహాన్ని ఖననం చేశారు. ఇలాంటి దురదృష్ట ఘటను చోటు చేసుకోకుండా అధికార యంత్రాంగం తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కారల్ మార్క్స్‌కు ఘన నివాళులు

విశాలాంధ్ర- బద్వేల్ : మార్చి 14 వతేదీ మంగళవారం కమ్యూనిస్టు సిద్ధాంత కర్త, మహోన్నత వ్యక్తి కార్ల్ మార్క్స్ 139వ సిపిఐ కార్యాలయం నందు సిపిఐ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ వీరశేఖర్ మాట్లాడుతూ మానవ జాతి చరిత్ర అంతా అతీత శక్తుల, పుణ్యపురుషుల సృష్టిగా గోషిస్తున్న సమయంలో మానవుడే చరిత్ర నిర్మాత అని తెలియజేసిన మహోన్నత వ్యక్తి కారల్ మార్క్స్ . ప్రకృతిలోని సకల జీవకోటికి భిన్నంగా మానవుడు పరికరాలు ఉత్పత్తి చేసి ప్రకృతిని తనకు బానిసగా చేసుకొని మానవ చరిత్రను తానే నిర్మించాడని మార్క్స్ ఉద్ఘోధించాడని,చారిత్రక భౌతిక వాదంతో గత చరిత్రనే కాదు భవిష్యత్ ఎలా నడుస్తుందో వివరించి చెప్పిన మహోన్నతుడని, అద్భుతమైన అధ్యయనంతో అనితర సాధ్యమైన కృషితో మానవజాతిని ప్రభావితం చేసిన గొప్ప వ్యక్తి కారల్ మార్క్స్ అని తెలిపారు. ఆయన మరణించి 140 ఏళ్ళు అయినా ప్రపంచాన్ని ప్రభావితం చేస్తూనే వున్నాడని ఆయన చూపిన మార్గంలో కోటాను కోట్ల మంది పయనిస్తూనే వున్నారన్నారు. జర్మనీలో పుట్టి యూరప్‌లోని అనేక దేశాల నుండి బహిష్కరణకు గురై 1849 నుండి లండన్‌లో ప్రవాసిగా జీవితం గడుపుతూ చివరివరకు అక్కడే మరణించారు. దుర్భర దారిద్రంలో వుంటూ కూడా కడవరకు కార్మికవర్గంతోనే నిలిచాడు. భారతదేశాన్ని గురించి కూడా పరిశీలన చేశాడు. వలస దోపిడీ తీవ్రంగా ఖండిరచడమే కాక వలసాధిపత్యానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాలను బలపర్చాడు. 1883 మార్చి 14న కన్ను మూశాడు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి జకరయ్య, ఏరియా సహాయ కార్యదర్శి చంద్రమోహన్ రాజు, పట్టణ కార్యదర్శి బాలు, జిల్లా సమితి సభ్యులు వెంకటరమణ, కార్యవర్గ సభ్యులు నరసింహ, పివి రమణ, పెంచలయ్య, ఇమ్మానియెల్, నాయకులు నాగసుబ్బయ్య, సుబ్బారెడ్డి, ఏసన్న పాల్గొన్నారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా



యువగళానికి పుత్తా సంఘీభావం

విశాలాంధ్ర- కమలాపురం : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం యాత్ర ఘనంగా ప్రారంభమైన విషయం అందరికి తెలిసిందే. ఈ పాదయాత్ర ప్రజల అభిమానం అనురాగాల మధ్య నడుస్తుందని ఈ నేపథ్యంలో మంగళవారం తంబళ్లపల్లె నిజకవర్గంలో జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్రకు తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి యువ నాయకులు పుత్తా చైతన్య రెడ్డి పుత్తా లక్ష్మీరెడ్డి లు తెలుగుదేశం అభిమానులు (50 వాహనాలు పైగా) తరలి పాదయాత్రలో హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్రప్రదేశ్ కావాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలపాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఈ యాత్రకు అడుగడుగునా విశిష్ట స్పందన లభిస్తుందని వారు తెలిపారు.

అధికార పార్టీకి తొత్తులుగా పనిచేసిన పోలీసు, రెవిన్యూ అధికారులు

సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఉపాధ్యాయుల ఎన్నికల్లో పోలీసులు రెవిన్యూ అధికారులు దొంగ ఓట్లు నమోదు ప్రక్రియ నుంచి నిన్న జరిగిన పోలింగ్ వరకు వైసీపీ పార్టీకి తొత్తులుగా పనిచేశారని దగ్గరుండి ఓట్లు వేయించారని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర అన్నారు. మంగళవారం వైయస్సార్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రాథమిక దశ నుండి ఓటర్ నమోదు ప్రక్రియ మొదలుకొని తప్పుడు ధృవీకరణ పత్రాల తో దొంగ ఓట్లు వేయించారని వాటిపై అధికారులకు విన్నవించిన ఫలితం లేదన్నారు. ఎన్నికలు జరిగే ప్రాంతంలో దొంగ ఓట్లు వేసే వారిని మేము గుర్తించి అధికారులకు చెప్పినప్పటికీ అధికారులు వారిని పట్టుకోకుండా మాపైన కేసులు నమోదు చేసే రీతిలో అధికారులు ఉన్నట్లు తెలుస్తోందన్నారు. ఎంత జరుగుతున్నప్పటికీ పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించారని అన్నారు. దొంగ ఓట్లు వేసేందుకు ప్రేరేపిస్తున్న భాష్యం స్కూల్ నాగ సుబ్బారెడ్డి పట్టుకుంటే పట్టుకున్న మాపై తప్పుడు కేసులు పెట్టనున్నట్లు తెలుస్తుందన్నారు. లింగాలలో బీటెక్ రవికి సంబంధించిన కారును పగల గొడితే పోలీసులు ప్రేక్షక పాత్ర వహించా రన్నారు. వీటన్నింటిపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని స్పందించకపోతే ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్స్ ఉపాధ్యాయ ఎన్నికల ఫలితాల్లో కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజు తప్పక గెలుస్తారని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు నాగసుబ్బారెడ్డి, ఆంజనేయులు, బాదుల్లా, చంద్రశేఖర్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకై వినతి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక ఆర్టీసీ బస్టాండు ఆవరణంలో ప్రయాణీకులకు అవసరమైన మౌలిక వసతులను కల్పించాలని కోరుతూ ప్రొద్దుటూరు ఆర్టీసీ డిపో అధికారులకు సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఓ వినతిపత్రం అందజేశారు. సౌకర్యాల కల్పనలో మొండిగా వ్యవహరిస్తే మరోమారు ఆందోళనకు సిద్ధపడతామని ఆ వినతి పత్రంలో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంవి సుబ్బారెడ్డి, ఏరియా సహాయ కార్యదర్శి నారాయణతో పాటు ప్రతాప్, షరీఫ్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా వినతిపత్రం ప్రతులను జిల్లా కలెక్టర్, మండల తాహసీల్దార్, మున్సిపల్ కమీషనర్, పట్టణ సీఐకి పంపినట్లు ఎంవి సుబ్బారెడ్డి తెలిపారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల పట్టణంలోని క్రాంతినగర్‌కు చెందిన మల్లెబోయిన కిశోర్ (40) ఈ నెల 8వ తేదీ నుంచి కనిపించడం లేదని భార్య ఉమ ఫిర్యాదు మేరకు మంగళవారం ఎర్రగుంట్ల అర్బన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇంట్లో గొడవలతో 8వ తారీఖు నుంచి కనిపించలేదని బంధువులు, సన్నిహితుల వద్ద విచారించినప్పటికీ ఆచూకీ లభ్యం కాని నేపథ్యంలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు అర్బన్ పోలీసులు తెలిపారు.

వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : చిలమకూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో చిలకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నులిపురుగుల నివారణ, హ్యాండ్‌వాష్‌పై విద్యార్థులకు మంగళవారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పీహెచ్‌సీ వైద్యురాలు సురేష్మా, హెల్త్ ఎడ్యుకేటర్ నాగమునిరెడ్డి, ఆరోగ్యానికి సంబందించిన పలు అంశాలపై విద్యార్థులకు తగు సలహాలు,సూచనలు చేశారు. ఆహారం తినేముందు, తరువాత అలాగే మలవిసర్జన అనంతరం చేతులను శుభ్రపరచుకోవాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయరాదని మరుగుదొడ్లను వినియోగించాలన్నారు. గోర్లను కత్తిరించుకోవడం, పాదరక్షలు లేకుండా తిరగరాదన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ విజయకుమారి, ఏఎన్ఎంలు, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థినులకు అవగాహన

విశాలాంధ్ర - పోరుమామిళ్ల : పోరుమామిళ్ల ప్రభుత్వ పాఠశాల యందు ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ మరియు మదర్ థెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు శారీరక ఎదుగుదల గురించి రుతుక్రమం గురించి ఆ సమయం లో తీసుకో వలసిన జాగ్రత్త ల గురించి అవగాహన సదస్సును నిర్వహించారు. ముందు గా ఈ కార్యక్రమం లో చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ మౌనిక రెడ్డి, ఎం టి ఎఫ్ నిర్వాహకురాలు ప్రజ్వాలా రెడ్డి మాట్లాడుతూ పీరియడ్స్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. ప్రతి విద్యార్థిని ఆ సమయంలో పరిశుభ్రతకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని నాణ్యమైన శానిటరీ నాప్కిన్స్ వాడాలని తెలియజేశారు. ప్రతి ఆడపిల్ల జీవితంలో సాధారణంగా జరిగే ప్రక్రియ అని, ఈ విషయంలో ఎటువంటి అనుమానం వచ్చినా తమ కుటుంబ సభ్యులు తో డిస్కస్ చేయాలని అవసరమైతే లేడీ డాక్టర్ను కన్సల్ట్ కావాలని సూచించారు. ఈ విషయంలో ఎటువంటి సహాయం కావాలన్నా తమ హాస్పిటల్ లో 24 గంటలు అందుబాటులో ఉంటూ సేవలందిద్దామని వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎఫ్ సి ఎన్ సంస్థ నిర్వాహకులు చిత్తా థామస్ రెడ్డి డాక్టర్ గీత ఏరువా సహకారంతో ప్రతి విద్యార్థినికి ఉపయోగకరమైన రుతుక్రమముపై కామిక్స్ పుస్తకాన్నిపంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అమెరికా దేశం నుండి విచ్చేసిన దంపతులు జేమ్స్ గిల్ క్రిస్ట్ అండ్ జీనా స్కూల్ స్టాఫ్ పాల్గొన్నారు.

నేడు ఉపాధి పనులపై ఓపెన్‌ఫోరమ్

విశాలాంధ్ర-లింగాల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో జరిగిన పనులపై ఓపెన్‌ఫోరమ్ నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సురేంద్రనాథ్ తెలిపార. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16 విడత సోషల్ ఆడిట్ కార్యక్రమం అన్ని గ్రామ పంచాయతీలలో నిర్వహించా మన్నారు. 2021 మార్చి నుంచి 2022 మార్చి వరకు జరిగిన పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.8.27కోట్ల విలువైన పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఈ పనులకు సంబంధించి అన్ని వివరాలను బహిరంగ సభ ద్వారా తెలియజేస్తామని ఆయన వెల్లడించారు.

స్కీం వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : స్కీం వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని మార్చి 17న విజయవాడలో జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని ఏఐటీయుసి కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగ సుబ్బారెడ్డి కార్మికులకు పిలుపునిచ్చారు. స్కీం వర్కర్స్ ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక కడప నగరంలోని వైయస్సార్ ప్రెస్‌క్లబ్‌లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్కీం వర్కర్స్‌కు ప్రభుత్వ పథకాలను వర్తింప జేయాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలలో స్కీం వర్కర్స్ పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు సంవత్సరాల తరబడి అమలకు నోచుకోవ దంలో నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ నినదించారు. రాష్ట్రంలో 73 షెడ్యూల్స్‌లోని కార్మికులు అందరికీ కనీస వేతనాలు బోర్డును తక్షణం ఏర్పాటు చేసి వీరికి అరియర్స్ తో కూడిన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్స్‌ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. మార్చి 17న విజయవాడలో జరిగే మహా ధర్నాకు స్కీం వర్కర్స్ పెద్ద ఎత్తున తరలిరావాలని వారుపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కడప జిల్లా అధ్యక్షుడు గుంటి వేణుగోపాల్, ఏఐటీయూసీ కడప జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ కేసీ.బాధుల్లా, ఏఐటీయూసీ కడప నగర ప్రధాన కార్యదర్శి ఉద్దే,మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన మల్లె సుబ్బయ్య

విశాలాంధ్ర - చెన్నూరు : పార్టీ కార్యక్రమాలలో, పార్టీ బలోపేతం కోసం బెస్త సాధికార కమిటీ సభ్యులు కృషి చేస్తున్నారంటూ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అభినందించినట్లు బెస్త సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు మల్లె సుబ్బయ్య తెలిపారు. మంగళవారం తంబళ్లపల్లి లో జరుగుతున్న యువగళం పాదయాత్రలో నారా లోకేష్‌ను కలిసి ప్రస్తుతం బెస్తలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సుబ్బయ్య విలేకరులతో మాట్లాడుతూ మేము చెప్పిన ప్రతి విషయానికి లోకేష్ స్పందిస్తూ బెస్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటానని తెలిపారు. అలాగే పార్టీ కార్యక్రమాలలో మరింత చురుగ్గా పాల్గొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే న్యాయమైన బెస్తల సమస్యలను తీరుస్తానని తెలిపాడని పేర్కొన్నారు.

జెఎన్‌టియులో బీటెక్ ఫలితాలు విడుదల

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: స్థానిక జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఫిబ్రవరి -2023 నెలలో నిర్వహించిన టువంటి బీటెక్ రెండవ సంవత్సరం మొదటి సెమిస్టర్ రెగ్యులర్,సప్లిమెంటరీ (ఆర్ 20) పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. వసుంధర తెలిపారు. ఈ ఫలితాలను కొద్ది సమయంలోనే విడుదల చేసినందుకు గాను పరీక్ష కేంద్ర విభాగాధిపతులైన ప్రొఫెసర్ కె. త్యాగరాజన్, డాక్టర్ ఎస్.రాధా క్రిష్ణలను ప్రిన్సిపాల్ అభినందించారు. పరీక్ష ఫలితాలను కళాశాలల వెబ్ సైట్ లో పొందుపరిచామని, విద్యార్థులు వెబ్ సైట్ లో పరీక్ష ఫలితాలు తెలుసుకోవచ్చని ఆమె వెల్లడించారు. ఉత్తీర్ణులైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. వసుంధర , వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆర్. రమణారెడ్డి, పరీక్ష కేంద్ర విభాగాల అధిపతులు, వివిధ డిపార్ట్మెంట్‌ల విభాగాధిపతులు అభినందించారు.

నులిపురుగులను తరిమేద్దాం..

విశాలాంధ్ర - చెన్నూరు : నులిపురుగును తరిమేద్దాం పిల్లలకు ఆరోగ్యవంతమైన జీవితాన్ని అందిద్దాం అని స్థానిక పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ చెన్నారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన మండలంలోని రామనపల్లి, రాచినాయపల్లి ప్రైమరీ పాఠశాలలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఇందుకోసం1 సంవత్సరం నుండి, 19 సంవత్సరాల పిల్లలందరికీ ఆల్బెండజిల్ మింగించడం జరిగిందన్నారు. ఈ నులిపురుగుల వల్ల పిల్లలలో రక్తహీనత పెరుగుదల లోపించడం, కడుపునొప్పి వంటి వ్యాధుల నుండి కాపాడవచ్చునని తెలియజేశారు. అంతే కాకుండా ఇతరత్రా వ్యాధుల నుండి కూడా పిల్లలను కాపాడుకోవచ్చని అన్నారు. మండల వ్యాప్తంగా 43 ప్రభుత్వ పాఠ శాలలు, 8 ప్రైవేట్ పాఠశాలలు అలాగే 52 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని, వీటిలో 6వేల6వందల 93 మంది పిల్లలు ఉన్నారని తెలిపారు. వీరిలో మంగళ వారం 6వేల104 మంది పిల్లలకు మాత్రలను మింగించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వంశీకృష్ణ, ఇంచార్జ్ ఎంపీడీవో గంగనపల్లి సురేష్‌బాబు, ఎంఈఓ, పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, ఆశవర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నులిపురుగుల మందు బిల్లలు పంపిణీ

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక అంబేద్కర్ గురుకుల బాలికల కళాశాలలో నులిపురుగుల మందు బిల్లలు పంపిణీ కార్యక్రమాన్ని అర్బన్ పరిధిలోని వైద్యుడు నంద కుమార్ ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. నగరంలోని అంగడివాని కేంద్రాలు పాఠశాలలు (ప్రైవేటు పాఠశాల) కళాశాలలో నులిపురుగుల మందు పిల్లలను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. నులిపురుగుల మందులు వాడడం వలన వాటి యొక్క ఉపయోగాలను విద్యార్థులకు వివరించారు. సుమారు ఎనిమిది వేల మందు బిల్లలను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తులసమ్మ, జోష్ణ తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగులను నిర్మూలించవచ్చు

విశాలాంధ్ర - వల్లూరు : పిల్లలకు అల్బెండజోల్ 400 మిల్లీగ్రాములు మాత్ర ద్వారా నులిపురుగుల సంక్రమణకు సులభంగా నిర్మూలించవచ్చని అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ ఖాదర్ వలీ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని వల్లూరు ఉన్నత పాఠశాల నందు జాతీయ నులి పురుగుల దినోత్సవం లో భాగంగా విద్యార్థులకు అవగాహన, నులిపురుగుల నివారణకు మందుల అందించారుఅందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు కిషోర బాలల కడుపులో నులిపురుగులు ఉన్నట్లయితే పోషకాహార లోపం రక్తహీనత వల్ల నీరసంగా ఉంటారన్నారు. శారీరక, మానసిక, ఎదుగుదల లోపాలను కలిగి ఉంటారన్నారు. ఈ కార్యక్రమం లో ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు డాక్టర్ శ్రీనివాసులు, మండల వైద్యాధికారి పనింద్ర, సిహెచ్ఓ వేణుగోపాల్, హెల్త్ సూపర్వైజర్ శివరాంరెడ్డి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా చదివితే మానసిక ఒత్తిడి ఉండదు: ఓఎస్డీ

విశాలాంధ్ర- పులివెందుల: ప్రతి విద్యార్థి ప్రణాళికా బద్ధం గా చదివితే పరీక్షలపై మానసిక ఒత్తిడి ఉండదని ఓఎస్డీ అనిల్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కెనడా దేశానికి చెందిన ఓటిఎఫ్ ఆర్గనైజషన్ వారి సహకారంతో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, ఉర్దూ ఉన్నత పాఠశాల, బ్రాహ్మణ పల్లి ఉన్నత పాఠశాలలోని 10 వ తరగతి పరీక్షలకు హాజరవుతున్న బాలికలకు పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు అందిస్తున్న కెనడా ఓడీఎఫ్ సేవలు అభినందనీయమన్నారు. ముందుగా విద్యార్థులకు భయం అంటే వీడాలన్నారు. ఒక లక్ష్యం నిర్దేశించుకుని ఏకాగ్రతతో ముందుకు వెళితే అనుకున్నది సాధించవచ్చన్నారు. పదో తరగతిలో ఆశించిన ఫలితాలు సాధించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖధికారి వీరారెడ్డి, ప్రధానోపాధ్యాయు రాలు పద్మావతమ్మ, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, సేవాసమితి సభ్యులు చాంద్ బాషా, హరీష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అంతులేని అవినీతి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశం లో పీసీసీ డెలిగేట్ బండి జకరయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్పి సత్తార్‌లు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలలో గతంలో ఏ పార్టీ ఎప్పుడు చేయని పద్ధతిలో సరికొత్త పద్ధతిలో అవినీతికి తెరతీసిందని వైసీపీ ప్రభుత్వం వాలంటీర్లను లోబరుచుకుని 6, 7, 8, 9, 10 తరగతులు మాత్రమే చదువుకున్న వారిని పట్టభద్రులుగా నమోదు చేయించి ఓట్లు వేయించడం వైసీపీ అవినీతికి పరాకాష్ట. సోషల్ మీడియాలో ఈ విషయం వైరల్ అయినా ఎన్నికల కమీషన్ ఎన్నికలు రద్దు చేయకపోవడం అవినీతిలో భాగమే. రకరకాలుగా ఓటర్లను ప్రలోబాలకు గురిచేయడమే కాకుండా పూర్తిగా ఇది అధికార దుర్వినియోగం. అనర్హులను ఓటర్లుగా నమోదు చేసిన అధికారులను గుర్తించి వెంటనే సస్పెండ్ చేసి, అరెస్ట్ చేయాలన్నారు. అవినీతితో, అధికార దుర్వినియోగంతో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలను వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీగా డిమాండ్ చేశారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు వేదవ్యాస విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: ప్రొద్దు టూరు పట్టణంలోని వేదవ్యాస డిగ్రీ కళా శాల విద్యార్థులు మరో సారి తమ సత్తాను చాటారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికై అందరి ప్రశంసలు అందుకున్నారు. కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న కె.కావ్య, జి.రాహుల్, సి.వసంత్‌లు కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రామ డాక్ సేవక్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్నారు. అందుకు సంబంధించి సర్టిఫికెట్ల పరిశీలన అనంతరం ఫలితాలు విడుదల చేసింది. ఇందులో కళాశాలకు చెందిన కె.కావ్య, జి.రాహుల్, సి.వసంత్‌లు సత్తా చాటారని కరస్పాండెంట్ ఎల్.నాగేశ్వర రెడ్డి తెలిపారు. విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి కళాశాలలో ప్రత్యేకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలపై అవగాహణ కల్పిస్తూ వారికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. దీంతో కళాశాల నుండి ఇప్పటికే అనేక మంది విద్యార్థులు పలు ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగాలు సాధించా రన్నారు. తాజాగా ముగ్గురు విద్యార్థులు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక కావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో కూడ విద్యార్థులకు మెరుగైన శిక్షణ ఉద్యోగాలు సాధించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సంధబ్బంగా విద్యార్థులకు కళాశాల ప్రెసిడెంట్ జి.సుదర్శ ణ రెడ్డి, యన్ఎస్ఎస్ ప్రోగ్రామ్స్ ఆఫీసర్స్ కె.నాగరాజు, వి.రామలక్ష్మిరెడ్డి, సృజన్ కోచింగ్ నిర్వాహకులు, అధ్యాపకులు అభినందించారు.

ఐక్యతగానే ముందుకెళ్దాం: బీటెక్ రవి

విశాలాంధ్ర-పులివెందుల: అందరం ఐక్యతగానే ముందుకెళ్తామని టీడీపీ ఎమ్మెల్సీ బీటెక్ రవి ఆ పార్టీ నాయకులకు సూచించారు. సింహాద్రిపురం మండలం కసనూరు గ్రామంలో మంగళవారం వేంపల్లెకు చెందిన టీడీపీ నాయకులతో ఆయన సమావేశమ య్యారు. సోమవారం జరిగిన శాసన మండలి ఎన్నికలపై ఆయన టీడీపీ నాయకులను అడిగి తెలుసుకున్నారు. వేంపల్లెలో జరిగిన పట్టభద్రుల మండలి ఎన్నికల తీరు గురించి తెలుసుకున్నారు. అనంతరం ఆయన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ వైసీపీ అరాచ కాలకు అడ్డుకట్టపడే రోజులు అతి దగ్గరలోనే ఉన్నాయన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న వైసీపీ ప్రభుత్వ తీరు పట్ల రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారన్నారు. ఇప్పటికే ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గాలు కూడా వైసీపీ ప్రభుత్వం పట్ల తీవ్ర వ్యతిరేకతను వ్యక్తంచేస్తున్నాయన్నారు. టీడీపీ కార్యకర్తలు కష్టిస్తే విజయం మనదే అన్నారు. పార్టీ అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్త అంకితభావంతో కృషి చేయాలని కోరారు. కష్టపడే ప్రతి కార్యకర్తలకు పార్టీలో సముచితస్థానం లభిస్తుందని భరోసా ఇచ్చారు. బీటెక్ రవిని కలిసిన వారిలో మండల కన్వీనరు రామమునిరెడ్డి, టిడిపి సీనియర్ నాయకుడు పాపిరెడ్డి, మండల మైనార్టీ కన్వీనర్ తెలంగాణ వలి, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇనాయతుల్లా, గోగుల మారుతి, మండల ఉపాధ్యక్షుడు వీరభద్ర, డక్కా రమేష్, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

కేంద్ర పొగాకు పరిశోధన సంస్థతో వైవియు ఎంఓయు

విశాలాంధ్ర-కడప వైవీయూ : పరిశోధనలకు ఊతమిచ్చేలా రాజమండ్రి కేంద్ర పొగాకు పరిశోధనా సంస్థ తో యోగి వేమన విశ్వ విద్యాలయం మధ్య అవగాహనా ఒప్పం దం కుదిరింది. వైవీయూ ఇంక్యుబేషన్ సెంటర్ సంచాలకులు ఆచార్య చంద్రశేఖర్, పరిశోధన అభివృద్ధి (ఆర్ అండ్ డి) సంచాలకులు ఆచార్య పి.చంద్ర ఓబుల్ రెడ్డి సోమవారం రాజమండ్రిలోని కేంద్ర పొగాకు పరిశోధన సంస్థ సంచాలకులు డాక్టర్ మాగంటి శేషుమాధవ్, పరిశోధకులు డాక్టర్ చంద్రశేఖరరావు, డాక్టర్ సరళ, డాక్టర్ సుబ్బయ్య, డాక్టర్ కస్తూరి కలిసి అవగాహన పత్రాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా వై వి యు ఆచార్యులు ఎ చంద్రశేఖర్, ఆచార్య పి.చంద్ర ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ పసుపు, అశ్వగంధ, ఆముదం, మిరప, పొగాకు మొక్కల్లో పరిశోధన నిమిత్తం పరస్పర అంగీకారం జరిగిందన్నారు. శాస్త్ర పరిశోధన ప్రాజెక్ట్ నిధులకు సహకారం అందించడం, పీజీ, పరిశోధక విద్యార్థుల పరిశోధనకు చేయూతను అందిస్తారన్నారు. తమ విశ్వవిద్యాలయం కేంద్ర పొగాకు పరిశోధన సంస్థతో ఎంఓయు కుదుర్చుకోవడం సంతోషంగా ఉందని ఉపకులపతి ఆచార్య జింకా రంగ జనార్ధన్, రిజిస్ట్రార్ ఆచార్య వై. పి. వెంకట సుబ్బయ్య, ప్రిన్సిపాల్ ఆచార్య కృష్ణా రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

అంతర్జాతీయ గణిత దినోత్సవం నిర్వహణ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కెఎస్ఆర్ఎం కళాశాలలో కళాశాల హ్యుమానిటీస్ సైన్సెస్ విభాగం వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధాన ఆచార్యులు డాక్టర్ విఎస్ఎస్ మూర్తి మాట్లాడుతూ మానవుని దైనందిన జీవితంలో గణితం యొక్క ప్రాముఖ్యత ఎంతో అవసరమని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న గణిత ఔత్సాహికులు అంతర్జాతీయ గణిత దినోత్సవాన్ని లేక 'పై 'దినోత్సవం ప్రతి ఏడాది మార్చి 14న గణిత స్థిరాంకం 'పై' గుర్తించడానికి జరుపుకుంటారని, మార్చి 14 వ తేదీ పై (3.14) విలువను సూచిస్తుందని గుర్తు చేశారు. అనంతరం అంతర్జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని మ్యాథమెటిక్స్ పజిల్స్ పోటీలను నిర్వహించి ప్రథమ, ద్వితీయ, స్థానంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగాధి పతులు డాక్టర్ వాణి, ప్రోగ్రాం సమన్వయకర్తలు జి.శ్రీధర్, డా. వి.రామచంద్ర రెడ్డి అధ్యాపక సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలు తమ సొంత ఖర్చులతో నీటిని తొలగిస్తున్నారు

విశాలాంధ్ర - కమలాపురం : మండలంలోని సి.గోపులాపురం గ్రామ ప్రజలు అధికారులు, నాయకులకు తమ గ్రామా నికి వెళ్ళే రైలు వంతెన కింద నిరంతరం మురుగునీరు నిలిచి రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఉందని మురికి నీటిని తొలగించమని పలుమార్లు తెలియజేసినప్పటికీ నామమాత్రంగా చేస్తున్నారే తప్ప శాశ్వత పరిష్కారం చేయడం లేదని ఆ గ్రామ ప్రజలు వాపోతున్నారు. గ్రామ ప్రజలు తమ సొంత ఖర్చులతో ట్రాక్టర్లు ఏర్పాటు చేసుకుని నీటిని తొలగించుకునే ప్రయత్నం చేస్తున్నారు. మంగళవారం గ్రామానికి ఒకవైపు వంక, మరోవైపు అండర్ వంతెన (బ్రిడ్జి) కిందీ భాగం నుండి రాకపోకలు ఉండడంతో ఎటూపోలేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. గోపులాపురం గ్రామంలో దాదాపు 100 కుటుంబాలు 400కు పైగా జనాభా ఉన్నారని నిత్యం పాఠశాలలకు వెళ్ళే విద్యార్థులు, కూలీ పనులకు వెళ్ళే కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు రైల్వే అధికారులు స్పందించి శాశ్వత రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వం తెలిపారు.

ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

విశాలాంధ్ర-సిద్ధవటం : సిద్ధవటం మండలంలో సోమవారం జరిగిన పట్టభద్రుల ఎన్నికల్లో తెదేపా ఎంఎల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామ్‌గోపాల్ రెడ్డికి మద్దతుగా ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదములు తెలుపుతున్నట్లు రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి నాగముని రెడ్డి, రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి గంజి సుబ్బరాయుడులు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ తరుపున ఎంఎల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డిని ఎంపిక చెయ్యడం జరిగిందన్నారు. ఎంఎల్సీ అభ్యర్థి మద్దతునిచ్చి ఆయనకు ఓటు వేసిన, తెలుగుదేశం పార్టీ అభిమానులకు మద్దతుదారులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అలాగే ఈ సందర్భంగా సిద్ధవటం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి విజయం కోసం శ్రమించిన నాయకులకు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జింకా శివ, వెంకటసుబ్బయ్య, బండి ఓబులేసు, కమ్మపాలెం యువ నాయకుడు దారపునేని రాజానాయుడు, నాగభూషణం, బాలసుబ్బయ్య, శ్రీను, శివ, సామా శ్రీనివాసులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా

గాలేరు నగరి ప్రాజెక్ట్‌కు నిధులు కేటాయించండి

విశాలాంధ్ర-చిట్వేలి : మన రాష్ట్ర ప్రభుత్వం ఈ బడ్జెట్ సమావేశాలలో నైనా గాలేరు-నగిరి సుజల స్రవంతి నీటిపారుదల ప్రాజెక్టుకు నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన ఈ ప్రాజెక్టును పూర్తి చేసి రాజంపేట మరియు రైల్వే కోడూరు నియోజకవర్గాల్లో తాగు, సాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలనీ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు మలిశెట్టి జతిన్ ప్రభుత్వాన్ని కోరారు. అలాగే పేద మధ్య తరగతి ప్రజలు ఆరోగ్య నిమిత్తం కొనేటటువంటి అన్ని మందులపైన ప్రభుత్వం 90శాతం రాయితీ ఈ బడ్జెట్ సమావేశాల నుంచి ఇవ్వాలని జతిన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు మలిశెట్టి రాహుల్, మలిశెట్టి వెంకటయ్య, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

చురుకైన మేధస్సు మెరుగైన ఆరోగ్యంతోనే సాధ్యం:మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పీలేరు: బడి పిల్లల శారీరక మానసిక వికాసాభివృద్ధికి అల్బెన్డజోల్ మాత్ర ఎంతో దోహదం చేస్తుందని పీలేరు మాజీ ఎమ్మెల్యే శ్రీనాద్ రెడ్డి స్థానిక సర్పంచ్ డాక్టర్ హబీబ్ బాషా మరియు డాక్టర్ చంద్రశేఖర్ సంయుక్తంగా వివరించారు.మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని పీలేరు పట్టణ కోటపల్లి బాలికల పాఠశాల బాలికలకు డివార్మింగ్ మాత్రలు మింగించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వక్తలు వివరిస్తూ విద్యార్థుల్లో మంచి జీవనశైలితో మేలైన ఆరోగ్యముతోపాటు నులిపురుగుల నివారణ సాధ్యమని ఫలితంగా రక్తహీనత లాంటి రుగ్మతలు దరిచేరక, మంచి మేధస్సు విద్యార్థి స్వాంత మవుతుందని,కావున అల్బెన్డజోల్ మాత్ర అందరూ సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. డాక్టర్ చంద్రశేఖర్ పిల్లలకు సంబంధిత ఆరోగ్య సూచనలిస్తూ, వారానికి ఒకరోజు గోర్లు కత్తిరించుకోవలని, శుభ్రమైన నీటిని త్రాగలని, పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పాటించా లన్నారు. ఈ కార్యక్రమములో పర్యవేక్షకులు కుసుమ, ఏఎన్ఎం భార్గవి, సిహెచ్ఓ చంద్రకళ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,మరియు ఉపాధ్యాయులు ఆశా కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను తరిమేద్దాం

విశాలాంధ్ర -సుండుపల్లె : జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు, పాఠశాలల యజమానులకు విద్యార్థిని, విద్యార్థులకు వైద్యులు సునీల్ కుమార్ నాయక్, ఎంపీడీఓ రామచంద్ర ఆధ్వర్యంలో అల్బెండజోల్ మాత్రలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సునీల్ కుమార్ నాయక్, రామచంద్రలు మాట్లాడుతూ ఆరోగ్య వంతమైన పిల్లల కోసం నులిపురుగులను నులిమేద్దామని, పిల్లలు, కిశోర బాలల కడుపులో నులిపురుగులు ఉన్నట్లయితే పోషకాహార లోపం, రక్తహీనత వల్ల నీరసంగా ఉంటారని, శారీరక, మానసిక ఎదుగుదల లోపాలను కలిగి ఉంటారని తెలిపారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో రోజులలో డీవార్మింగ్ చేయబడని పిల్లలకు మార్చి18 తేదీలో జరిగే మాప్-అప్ రోజులో అల్బెండజోల్ 400 మి.గ్రా మాత్రను వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ శారద స్కూల్ సీతారామరాజు లిటిల్ ఫ్లవర్ స్కూల్ నాగేశ్వరరావు, ఏయన్ యం,యం.యల్.హెచ్.పి ఏ.సచివాలయం ఏ.యన్‌యంలు, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహా ధర్నాను విజయవంతం చేయాలి:ఏఐటియుసి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : అంగన్వాడి సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 17న శుక్రవారం రోజు విజయవాడ ధర్నా చౌక్ వద్ద చేపట్టే మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏపి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ అన్నమయ్య జిల్లా కో కన్వీనర్ నంద్యాల సరోజమ్మ పిలుపునిచ్చారు. మంగళవారం ఏఐటియుసి కార్యాలయం వద్ద పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అశుతోష్ మిశ్రా కమిటీ ప్రకారం రూ 26 వేల రూపాయలు వేతనం ఇవ్వాలన్నారు. పెరుగుతున్న ధరలు కనుగుణంగా వేతనాలు పెంచి ఇవ్వాలన్నారు. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.మహాధర్నా కార్యక్రమానికి పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలరు.

ఘనంగా ముగిసిన చింతకోటమ్మ తిరుణాల

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల పరిధిలోని చిన్నగొల్లపల్లె గ్రామ పంచాయతీ పూజారివాండ్లపల్లె వద్ద వెలిచిన ప్రాచీన గ్రామదేవత చింతకోటమ్మ తిరుణాల మంగళవారం ఉదయంతో ఘనంగా ముగిసింది. తిరుణాల ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. తిరుణాల ఉత్సవాలలో భాగంగా గత 10 రోజులుగా గ్రామ పంచాయతీలోని పలు పల్లెల్లో భక్తుల దర్శనార్థం పల్లకిలో అమ్మవారిని ఊరేగించి ఆదివారం ఆలయానికి తీసుకువచ్చి పూజలు చేశారు. రెండవ రోజు సోమవారం ఉదయం పుట్ట బంగారు తెచ్చుట, పొంగుపాలు పెట్టుట, తొగట వీర క్షత్రియుల వీరగాసి విన్యాసాలు, కల్లు పోయుట, ఆశాది వారిచే అమ్మవారి కథ చెప్పడం కార్యక్రమాలు నిర్వహించారు. మొక్కుబడుల్లో భాగంగా సోమవారం రాత్రి రంగురంగుల విద్యుత్ దీపాలంకరణ చే చాందిని బండ్లు కట్టి అమ్మవారి ఆలయం వద్ద ప్రదక్షిణలు నిర్వహించారు. గ్రామ ప్రజలు బోనాలు సమర్పించారు.చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. దీంతో తిరణాల అత్యంత వైభవంగా ఘనంగా ముగిసింది. సుండుపల్లి ఎస్ఐ రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.

నూతన కోర్టు భవన నిర్మాణాల కోసం సహకరించండి

విశాలాంధ్ర-నందలూరు:100 సంవత్సరాలు పైగా చరిత్ర గల నందలూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, నూతన భవన నిర్మాణాల కోసం సహకరించాలని హై కోర్ట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ అమరావతి నందు హైకోర్టు జడ్జి, కడప జిల్లా పోర్టుఫోలియో జడ్జి ఎన్. జయసూర్య, హైకోర్టు అడ్మినిస్ట్రేటివ్ రిజిస్ట్రార్ గిరిధర్ లను ఉమ్మడి అన్నమయ్య, కడప జిల్లా లలోని నందలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు దాసరి నరసింహులు కోరినట్టు తెలియజేశారు. ఈ సందర్భంగా మంగళవారం నరసింహులు మాట్లాడుతూ సమస్యను సానుకూలంగా విన్న వారు సానుకూలంగా స్పందించి నూతన భవన నిర్మాణాల కోసం సహకరిస్తామని హామీ ఇచ్చారు. తన వెంట స్థానిక బార అసోసియేషన్ సెక్రటరీ గొబ్బిళ్ళ సుబ్బరామయ్య, సీనియర్ అడ్వకేట్ చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారని తెలిపారు.

గిరిజన సమాఖ్య రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర మహాసభలు ఏప్రిల్ నెల 25 26 తేదీలలో రాయచోటిలో జరిగే మహాసభలను జయప్రదం చేయాలని రాయచోటి లోని సిపిఐ పార్టీ కార్యాలయంలో గిరిజన సమాఖ్య అన్నమయ్య జిల్లా అధ్యక్షులు విశ్వనాథ్ నాయక్ అధ్యక్షతన గిరిజన సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడుతూ. వచ్చే నెల జరిగే 25 26 తేదీలలో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలన్నారు. రాష్ట్ర మహాసభలకు గిరిజనలు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు విశ్వనాథ నాయక్ ఉపాధ్యక్షులు అశోక్ అంజి.. లంబాడ సంఘం జాతీయ నాయకులు మూడే శంకర్ నాయక్. ఈఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కోటి, గిరిజన నాయకులు ఎల్లప్ప రాజారాం నాయక్ దేవరాజ్ నాయక్ ఈనోజి మనోహర్ రాజా నాయక్ తదితరులు పాల్గొన్నారు

దొడ్డి దారిన ఎన్నికలు వైసీపీకి వెన్నతో పెట్టిన విద్య

- మండలి ఎన్నికల సరళిపై టిడిపి నేత మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ధ్వజం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:శాసనమండలి ఎన్నిక ల్లో దొడ్డిదారిన లబ్ధిపొందడం అధికార పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అని, వైసీపీ అధికారం చేపట్టినప్పటి నుండి దొంగ ఓట్లతో, నామినేషన్ పత్రాలను చించివేయడం, పోటీలో ఉన్న ప్రత్యర్థులను భయభ్రాం తులను చేసి గద్దెనెక్కడం వైసీపీకి అలవాటేనని రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకుడు మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి అన్నారు. రాయచోటిలోని మండిపల్లి భవనం నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మండిపల్లి మాట్లాడుతూ నిన్నజరిగిన పట్టభద్రుల, ఉపాధ్యాయ మండలి అభ్యర్థుల ఎన్నికల సరళి రాజ్యాంగాన్ని, భారత ఎన్నికల కమీషన్ విధానాన్ని అపహాస్యం చేసేవిధంగా అధికార పార్టీ తీరు ఉందని, అధికార పార్టీ అడుగులకు మడుగులొత్తే విధంగా ఎన్నికల సిబ్బంది ప్రవర్తించడం భారతదేశ ప్రజలకు వ్యవస్థలపై ఉన్న నమ్మకాన్ని వమ్ముచేయడమేనని ధ్వజమెత్తారు. ఎన్నికల సమయంలో అధికారపార్టీ నేతలు విచ్చలవిడిగా డబ్బులను పంచుతూ, మద్యాన్ని సరఫరా చేస్తూ మీడియా కెమెరాలకు అడ్డంగా దొరికినా పోలీసులు, అధికారులు పట్టీ పట్టనట్లు ఉండడం దేనికి సంకేతమని హెచ్చరించారు. అలాగే కనీసం 7,8,9 మరియు 10 వ తరగతి చదవని వారితో పట్టభద్రుల ఓట్లను వేయించడం, ఎన్నికలకు ఎటువంటి సంబంధం లేని అధికారపార్టీ గుండాలు ఎన్నికల బూత్ లలో ఓటర్లను ప్రలోభపెడుతుంటే పోలీసులు ప్రేక్షకపాత్ర వహించడం చూస్తూంటే అసలు మన రాష్ట్రంలో వ్యవస్థలు ఉన్నాయా అనే అనుమానం కలుగుతోందని ధ్వజమెత్తారు. దొంగ ఓట్లు, ప్రతిపక్ష పార్టీపై బెదిరింపులు, దాడులతో ఎన్నికలను నిర్వహించడం అధికార వైసీపీకే చెల్లిందని, రాష్ట్ర ప్రజలందరూ వైసిపి ఆరాచకాలను గమనిస్తున్నారని త్వరలోనే ప్రజలు జగన్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు నారా లోకేష్ చేపడుతున్న యువ గళం పాదయాత్రను చూసి వైసీపీకి వెన్నులో వణుకు పుట్టిందని ఎద్దేవ చేశారు.

కలికిరి జేఎన్టీయూ కళాశాలలో ఘనంగా దశాబ్ది ఉత్సవాలు

విశాలాంధ్ర-కలికిరి(పీలేరు): కలికిరి జేఎన్టీయూ కళాశాలలో దశాబ్ది ఉత్సవాలు ప్రిన్సిపాల్ ఎస్ వి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కలికిరి జేఎన్టీయూ కళాశాల స్థాపించి పది సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా దశాబ్ది ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా రెండవ రోజు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కే అపర్ణ ఆధ్వర్యంలోకళాశాలలో ఎత్నిక్ డే అనగా సంప్రదాయ దినోత్సవం మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా కళాశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు సంప్రదాయ దుస్తులను ధరించి కళాశాలకు రావడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్ వి సత్యనారాయణ మాట్లాడుతూ కళాశాల దశాబ్ది ఉత్సవాలు తన ఆధ్వర్యంలో జరగడం చాలా ఆనందంగా ఉందని ఇందులో ఇలాంటి సంప్రదాయ కార్యక్ర మాలు చేయడం విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు ఉల్లాసాన్ని కలిగించి మన సంస్కృతి సంప్రదాయాలను ఇతరులకు చాటే అవకాశం వచ్చిందని తెలిపారు. అదేవిధంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుభాష్ మాట్లాడుతూ విద్యార్థులందరూ మన దేశ సంస్కృతి సంప్రదాయాలు తగ్గట్టుగా వస్త్రధారణ ధారణలో రావడం చాలా ఆనందదాయకంగా ఉందని కళాశాల దశాబ్దిత్సాలు జరిగా సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయులకు శు భాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తున్న డాక్టర్ కె అపర్ణ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారా పిల్లలు సమైక్య భావాలు కలిగి మన ఆచార వ్యవహారాలు సంప్రదాయాలు అందరిలో ప్రబలుతాయని ఈ కార్యక్రమం నా ద్వారా చేయడం నాకు చాలా ఆనందంగా ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చెందిన వివిధ. విభాగాధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మునిగిపోయే నావ వైసీపీ:తులసిరెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధనకై మునిగిపోయే నావలాంటి వైసిపి పార్టీని వదిలి కాంగ్రెస్‌లో చేరాలని మాజీ రాజ్యసభ సభ్యుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ తులసిరెడ్డి కోరారు. మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో జగన్ ఆరాచక పాలనపై కరపత్రాలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తులసిరెడ్డి మాట్లాడుతూ అదానీ వ్యవహారం లో మోడీ, వివేకా హత్య కేసులో జగన్ అదః పాతాలానికి పడిపోయారన్నారు. బి అంటే బాబు జె అంటే జగన్ పి అంటే పవన్ అంటూ బీజేపీ అర్థాన్ని మార్చారు. రాష్ట్రంలో రైతులు, మహిళలు, ఉద్యోగులు, యువత, సర్పంచ్లు, కాంట్రాక్టర్ లు ఇలా అన్ని వర్గాల ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం పై తీవ్ర అసం తృప్తితో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గౌతమ్, ఏఐసీసీ సభ్యులు శంకర్, కడప జిల్లా అధ్యక్షులు నజీర్‌అహమ్మద్, రాయచోటి అసెంబ్లీ కన్వీనర్ అల్లాబకష్, సీనియర్ నాయకులు ఎస్ఎండీ గౌస్, చెన్నకృష్ణ, ఖాదిర్, మాబూబాషా, రఫీ, యాదవ సంఘ ఛైర్మన్ ఆనంద యాదవ్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నులిపురుగుల బారిన పడకుండా
పిల్లలను కాపాడుకుందాం

విశాలాంధ్ర- రామాపురం: పిల్లల్లో నులిపురుగులు ఉండడం వల్ల పెరుగుదల రక్తహీనత బుద్ధి మాన్యం ఏర్పడతయనీ నులిపురుగుల నుండి కాపాడుకోవ లని అన్నమయ్య జిల్లా డీఎంహెచ్వో కొండయ్య పిలువురించారు. మండలంలోని కస్తూరి బా బాలికల పాఠశాల అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులకు జాతీయ నులిపురుగుల నివారణ ఉత్సవాలలో భాగంగా మంగళవారం పాఠశాలలో విద్యార్థులకు అల్బెండజోన్ మాత్రలను భోజనం తరువాత మింగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఆరోగ్య విద్య పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధి కారులు విజయ్ కుమార్ వినోద్ కుమార్,సిహెచ్ఓ ఏలియ జెర్ .పిహెచ్ఎన్ విజయ్ కుమారి, హెల్త్ సూపర్వైజర్లు రాఘ వేంద్ర రాజు ఉమా మహేశ్వరి సిబ్బంది పాల్గొన్నారు.

నులిపురుగులను నులిమేద్దాం

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్ర మంలో భాగంగా మంగళవారం మధ్యాహ్నం శిబ్యాలలోని ప్రాథమికోన్నత పాఠశాల నందు విద్యార్థిని, విద్యార్థులకు యండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ జి. దివ్యరాణి ఆధ్వర్యంలో అల్బెండజోల్ మాత్రలు మింగ్రించారు.ఈ సందర్భంగా డాక్టర్ జి.దివ్యరాణి మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నులిమేద్దామని, పిల్లలు,కిశోర బాలల కడుపులో నులిపురు గులు ఉన్నట్లయితే పోషకాహార లోపం, రక్తహీనత వల్ల నీరసంగా ఉంటారని, శారీరక, మానసిక ఎదుగుదల లోపా లను కలిగి ఉంటారని తెలిపారు.జాతీయ నులిపురుగుల నిర్మూ లన కార్యక్రమము రోజులలో డీవార్మింగ్ చేయబడని పిల్లలకు మార్చి 18 తేదీలో జరిగే మాప్-అప్ రోజులో అల్బెండజోల్ 400 మి.గ్రా మాత్రను వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి, ఏయన్ యం వి.సరస్వతి,యం.యల్.హెచ్.పి ఏ.శిరీష, సచివాలయం ఏయన్ యం యం.అంజనమ్మ, అశాకార్యలు యం.రమాదేవి, యస్.లత,కె.రెడ్డమ్మ,ఇ.జ్యోతి పాల్గొన్నారు.

నులిపురుగుల నిర్మూలన - ఆరోగ్య సంరక్షణ

విశాలాంధ్ర-కెవి.పల్లి: కీలకమైన విద్యార్థి దశలో నులి పురుగుల నిర్మూలనతోనే ఆరోగ్య సంరక్షణ సాధ్యమవుతుందని నులిపురుగుల నిర్మూలన దినోత్సవము పరిశీలన అధికారి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. కంభంవారి పల్లె మండలం జిల్లేలమంద ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డిని జాతీయ నులిపురుగుల దినోత్సవము పరిశీలన అధికారిగా జిల్లా అధికారులు నియమించిన సందర్భంగా మండలంలోని గ్యారం పల్లె, జి. కొత్తపల్లి, సొరకాయల పేట గ్రామాలలోని అంగన్వాడీ, ప్రాథమిక పాఠశాల, రెసిడెన్సియల్ స్కూలు మరియు జూనియర్ కళాశాలలను ఆయన సందర్శించి కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ రక్తహీనత నివారింపబడి చదువులో వెనుకబ డకుండా, చురుకుగా ఉండేందుకు నులిపురుగుల నిర్మూలన మాత్రలు తప్పకుండా తీసుకోవాలన్నారు. సిబ్బంది కార్యక్రమం నిర్వహించిన విధానం, వారికి కల అవగాహన మరియు నైపుణ్యాన్ని పరిశీలిం చారు. ఉపాధ్యాయులు మరియు ఆరోగ్య సిబ్బందితో మాట్లా డుతూ ఈరోజు పాఠశాలకు హాజరు కాని, ఇంకా మాత్రలు పొందని విద్యార్థులందరికీ తప్పనిసరిగా మాప్-అప్ డే అయిన శనివారం రోజు మాత్రలు అందజేయాలని సూచిం చారు. కార్యక్రమంలో గ్యారంపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ పావని గౌరి, పబ్లిక్ హెల్త్ నర్సు రెడ్డెమ్మ, సామాజిక ఆరోగ్య అధికారిణి చంద్రమైత్రి సుధా, ఆరోగ్య సహాయకులు రహీన బేగం, శోభ, నాగరాజమ్మ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సమాజ సేవతో నిజమైన సంతృప్తి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సమాజ సేవ చేయడంలో నిజమైన సంతృప్తి కలుగుతోందని, ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని ప్రముఖ వైద్యురాలు డాక్టర్ ఉషా రాణి పేర్కొన్నారు. మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో కృష్ణ హాస్పిటల్ నందు ప్రముఖ వైద్యులు డాక్టర్ రెడ్డి మహేశ్వర్ రాజు,వైద్యురాలు ఉషా దంపతుల ఆర్థిక సౌజన్యంతో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి టిబి యూనిట్ రోగులకు న్యూట్రిషన్ ఫుడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాతలు డాక్టర్ ఉషా రాణి,డాక్టర్ మహేశ్వర్ రాజు మాట్లాడుతూప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలనే ఉద్దేశంతో టిబి రోగులకు మా వంతుగా న్యూట్రిషన్ ఫుడ్ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరికి న్యూట్రిషన్ ఫుడ్ చాలా అవసర మని, సరైన న్యూట్రిషన్ వల్లనే ఆరోగ్యాన్ని అధికంగా కాపాడుకో గలమని తెలిపారు. అనంతరం అధ్యక్షులు లయన్ షేక్ మహమ్మద్ మాట్లాడుతూ సమాజ సేవే లక్ష్యంగా మా సంస్థ ఆధ్వర్యంలో అనేక రకాల సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నందిని ట్రావెల్స్ వినోద్ కుమార్ నాయక్, ఫక్రుద్దీన్, టిబి యూనిట్ సూపర్వైజర్ గంగయ్య, కృష్ణ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాహనంతో సహా ఎర్రచందనం స్వాధీనం

విశాలాంధ్ర-పీలేరు: వాహనంతో సహా ఎర్రచందనాన్ని స్వాధీనం చేసుకున్నామని పీలేరు డిఎఫ్ఓ కిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా డిఎఫ్ఓ ఆదేశాల మేరకు ఎఫ్ఆర్ఓవెంకటరమణ తమ సిబ్బందితో కలిసి చిత్తూరు జిల్లా, రొంపిచర్ల మండలం, బొమ్మయ్య గారి పల్లె పంచాయతీ జమ్ము కుంట వద్ద తమ సిబ్బందితో నిఘా ఉంచి ఉండడంతో ఒక కారు అతి వేగంగా వస్తుండడంతో తమ సిబ్బంది కలసి కారును ఆపగా సదరు ఆ కారును ఆపకుండా అతివేగముగా వెళ్లి చీకటిలో వాహనాన్ని వదిలి డ్రైవర్ పారిపోయినాడని తెలిపారు. వాహనంలో తమ సిబ్బందితో సంయుక్తంగా కలిసి తనిఖీ చేయగా ఐదు ఎర్రచందనపు దుంగలు 141 కేజీలు మరియు వాహనంతో సహా ఎర్రచందనం దుంగల విలువ 10 లక్షలు ఉంటుందని అంచనా వేయడం జరిగిందని తెలిపారు.ఈ దాడిలో ఫ్లయింగ్ స్క్వాడ్ ఎఫ్ ఆర్ ఓ వెంకటరమణ తో పాటు ఎఫ్ బి ఓ ప్రతాప్, ప్రొటెక్షన్ వాచర్ ప్రభువు తేజ, డ్రైవర్ చరణ్ పాల్గొన్నారు.

కంప సముద్ర అగ్రహారం భూముల సర్వే

విశాలాంధ్ర-చిట్వేలి : మండలం కేఎస్ అగ్రహారం పంచాయతీ నందు రీ సర్వే కార్యక్రమాన్ని డ్రోన్ కెమెరాల ద్వారా సర్వే నిర్వహిస్తున్నట్టు తహసీల్దార్ మురళి కృష్ణ తెలిపారు. ఈ రీ సర్వే ద్వారా భూములను సమగ్ర సర్వే నిర్వహించడం జరుగుతుందని భూముల లెక్క పక్కగా ఆన్లైన్లో పొందుపరచబడి ఆన్ లైన్‌లో పొందుపరుస్తారని ఇందులో కేఎస్ అగ్రహారం వీఆర్వో భుజంగరావు, విలేజ్ సర్వేయర్ రోజా, డ్రోన్ కెమెరా సిబ్బంది పాల్గొన్నారు.

ఈనెల 18న సంత వేలంపాట

విశాలాంధ్ర-గాలివీడు:ఈ నెల 18 వ తేదీ శనివారం పశువుల సంత,కూరగాయల సంత,బస్టాండ్ గేటు కు వేలంపాట నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి సురేష్ కుమార్,సర్పంచ్ లక్ష్మీదేవమ్మ పేర్కొన్నారు.మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ వేలంపాటలో పాల్గొనదలచిన వారు శనివారం మధ్యాహ్నం 2 గంటలలోపు డిపాజిట్లను గ్రామపంచాయతీ కార్యాలయంలో చెల్లించాలన్నారు.పశువుల సంతకు రూ.2 లక్షలు,కూరగాయల సంతకు రూ.1.50 లక్షలు,బస్టాండు గేటుకు రూ.50 వేల రూపాయలు నగదు రూపంలో డిపాజిట్లు చెల్లించిన వారు మాత్రమే వేలంపాటలో పాల్గొనడానికి అర్హులౌతారన్నారు.

అందుబాటులో నూనె తీయు యంత్రం

విశాలాంధ్ర-కలికిరి : కృషి విజ్ఞాన కేంద్రం కలికిరి నందు వివిధ రకాలైన నూనె గింజలు అనగా వేరుశనగ నువ్వులు పొద్దు తిరుగుడు కొబ్బర నుండి స్వచ్ఛమైన నూనె తీయు యంత్రం అందుబాటులో ఉన్నది ఈ యంత్రం ద్వారా రోజుకు 150 -170 కిలోల గింజలు ఆడించవచ్చునన్నారు. ఈ విధంగా కిలోకి తొమ్మిది రూపాయలు చొప్పున ఖరీదు చెల్లించాలన్నారు. ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సమన్వయకర్త డాక్టర్ జీఎస్ పాండురంగ మరియు జ్యోతి గృహ విజ్ఞాన శాస్త్రవేత్త తెలిపారు.

సారా ఊట ధ్వంసం-కేసు నమోదు

విశాలాంధ్ర-పీలేరు: రాబడి సమాచారం మేరకు కలకడ మండలము, ఏనుగొండ పాలెం దిగువ తాండా గ్రామము నకు చుట్టు ప్రక్కల గల అడవి ప్రాంతం లో దాడులు చేయగా సుమారు 800 లీటర్ల బెల్లం ఊట ఉండగా ధ్వంసం చేసి కేసు నమోదు చేయడం అయినదని పీలేరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ. వై.గురు ప్రసాద్ తెలిపారు. ఈ దాడులలో ఎస్ఐ లక్ష్మి నరసయ్య, సిబ్బంది,ఈసీలు సుధాకర్, సురేష్‌లు పాల్గొన్నారు.

నేటి నుండి ఇంటర్ పరీక్షలు

విశాలాంధ్ర-పీలేరు: నేటి నుండి ఇంటర్ పరీక్షలు ప్రారంభం ఆయుతున్నాయి.పీలేరులో 4 సెంటర్లలలో ఇంటర్ విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మొదటి సంవత్స విద్యార్థులకు నేడు 15 నుండి 38వరకు,రెండవ సంవత్సర విద్యార్థులకు ఈనెల 16వ తేదినుంది 29 వవేదీవరకు జరుగు తాయి. పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9 గంనుండి మధ్యాహ్నం 12 గంటలవరకు జరుగుతాయని అయితే విద్యార్థులందరు అర్ధగంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకొవాలి మంగళ వారం ఉదయం 11 గంటలకు ఇన్విజిలేటర్ల కు మీటింగ్ నిర్వహించిన చీప్ సూపరిండెంట్స్ ,డిపార్ట్మెంట్స్ ఆఫీసర్స్ ఆయా పరీక్ష కేంద్రాలలో ఇన్విజి లెటర్లకు సూచనలు, సలహాలు ఇచ్చారు.ఇన్విజిలేటర్లు విద్యార్థులు ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్ ఫోన్లు, క్యాలిక్యులేటర్లు, ఎటువంటి పరికరాలను పరీక్ష హాల్లోకి తీసుకు రాకుండా చెక్‌చేసి విద్యార్థులని పరీక్ష హాల్లోకి అనుమతించాలన్నారు.

ప్రజలకు అండగా జనసేన పార్టీ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు జనసేనపార్టీ అండగా ఉంటుందని జనసేనపార్టీ సీనియర్ నాయకులు గంధం శెట్టి దినకర బాబు పేర్కొన్నారు. మంగళవారం జనసేనపార్టీ ఆవిర్భావదినోత్సవం సంద ర్భంగా తన పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి జనసైనికులకు వీరమహిళలకు అభిమానులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా దినకర బాబు మాట్లాడుతూ పరపతికోసం పదవులకోసం స్వార్థ చింతనతో జనసైనికులు పనిచేయరన్నారు. జనసేనకి జనాలకు మధ్య అనుసంధానకర్తలుగా పని చేస్తారన్నారు.పచ్చ మరియు నీలి మీడియా విష ప్రచారాలను నమ్మవద్దన్నారు. కుల మత ప్రాంత వర్గ విభేదాలకు పార్టీలో స్థానం లేదన్నారు. రాష్ట్ర అభివృద్ధి దృష్ట్యా మూడో ప్రత్యామ్నాయం అవసరమన్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలంటే 2024 ఎన్నికలలో జనసేన పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. శశి, సునీత,సంధ్య,ఎద్దల అనంతరాయలు, కొర్లకుంట గిరిధర్, సాయి, దినేష్,శంకర్ తదితరులు పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

నులిపురుగుల నిర్మూలనకు కృషి చేయాలి

విశాలాంధ్ర-నందలూరు: నులి పురుగుల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రభుత్వ వైద్యాధికారి, ఆకేపాడు ప్రోగ్రాం ఆఫీసర్ సృజన సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ నందలూరు, రాజంపేట మండలంలోని ఆకేపాడు జాతీయ నిలుపురుగుల దినోత్సవం విజయవంతం అయిందని అన్నారు. ప్రతి సంవత్సరం మార్చి నెల 14వ తేదీన జాతీయ నులిపురుగుల దినోత్సవం జరుగుతుందన్నారు. జాతీయ పులిపురుగుల దినోత్సవం కొరకు కేంద్ర ప్రభుత్వం స్థానిక మండలం నందు 61 పాఠశాలలు, మూడు కళాశాలలు,57 అంగన్వాడి సెంటర్లు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అశ్విని చంద్ర, సిహెచ్ఓలు వెంకట నారాయణ,రాజమ్మ, సూపర్వైజర్ జయప్రకాష్, శివరాం, ఎంఎ హెచ్వో రాజు సిహెచ్ఓ ఎన్‌హెచ్ఎం ఆరిఫ్ బాబు, ఏఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణతోనే సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-గాలివీడు:నులిపురుగుల నివారణతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని నులివీడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్ వైజర్ దేవేంద్ర రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం నులివీడు పిహెచ్ సి పరిధిలో సంవత్సరం నుండి 19 సంవత్సరాలు కలిగిన 3825 మంది విద్యార్థులకు గాను 3640 మంది విద్యార్థులకు నులిపురుగు నివారణకు అల్బెన్డాజోల్ మాత్రలను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది,ప్రభుత్వ ప్రవేటు ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.